# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 23, డిసెంబర్ 2025


## కొలువుదీరిన కొత్త సర్పంచులు...



❖ సమస్యలతో స్వాగతం పలికిన గ్రామ పంచాయతీలు

❖ తాగునీరు, పారిశుద్ధం, రహదారులే తొలి సవాళ్లు

పెంచికల్‌పేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి సోమవారం ప్రమాణస్వీకారాల అనంతరం బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులకు గ్రామ పంచాయతీలు సమస్యలతోనే స్వాగతం పలికాయి. దాదాపు రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగిన గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయి, ప్రజా సమస్యలు పేరుకుపోయిన పరిస్థితి నెలకొంది. ప్రత్యేక అధికారులు ఉన్న కాలంలో నిధుల కొరత, నిర్ణయాల ఆలస్యం కారణంగా తాగునీరు, అంతర్గత రహదారులు, డ్రైనేజి, పారిశుద్యం వంటి ప్రాథమిక వసతులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సర్పంచులు ఈ సమస్యలన్నింటిని ఎదుర్కొంటు పాలన ప్రారంభించాల్సి న పరిస్థితి ఏర్పడింది. అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ఇబ్బందులు:గ్రామా పంచాయతీలకు రావాల్సి న నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో అనేక అభివృద్ధి పనులు మధ్యలోనే ఆగిపోయాయి. పెండింగ్ బిల్లులు, అర్ధాంతరంగా నిలిచినా పనులు, నిర్వహణ లోపాలతో గ్రామాల్లో అసంతృప్తి నెలకొంది. ముఖ్యంగా తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు, రికార్డుల భద్రతకు, సమావేశాల నిర్వహణకు సరైన ఫర్నిచర్ లేకపోవడం పక్కాభవనాలు లేకపోవడం, కొన్ని గ్రామాల్లో శిథిలావస్థలోకి చేరిన భవనాలు సర్పంచులకు తొలి సవాళ్లుగా మారాయి. ప్రజల అంచనాలు... సర్పంచుల భాధ్యతలు:ఎన్నికల అనంతరం ప్రజలు కొత్త సర్పంచులపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే ముందుగా ఆర్థిక సమస్యలు మిగతా 2లో..

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

✦ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి




నస్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదు నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలతో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, పట్టణ ప్రాంతాలలో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ రోజుకి 10 వేల చొప్పున చేస్తూ నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని, మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో బ్లర్ ఫోటోగ్రాఫ్/స్మాల్ ఫోటోగ్రాఫ్/ఇంప్రాపర్ ఫోటోగ్రాఫ్‌ల గుర్తింపు చేపట్టాలని, ఫారం 8 ద్వారా అసలైన ఫోటోగ్రాఫ్ సేకరించి నవీకరించాలని, ఈ ప్రక్రియ జనవరి 13, 2026లోగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, బిఎల్ఓల వారీగా సమీక్ష నిర్వహించి పురోగతి లేని బిఎల్ఓ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బొలెరో వాహనాన్ని ఢీకొన్న లారీ

## ముగ్గురు కూలీలు మృతి

✶ పది మందికి గాయాలు ✶ సంఘటన స్థలాన్ని పరిశీలించిన మంచిర్యాల డీసీపీ భాస్కర్






జైపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంతో 63వ జాతీయ రహదారి రక్త సిక్తం అయింది. జైపూర్ సీఐ నవీన్ కుమార్ తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర నుంచి 23 మంది కూలీలు సుల్తానాబాద్ ప్రాంతంలో వరి నాట్లు, ఇతర కూలీ పనుల నిమిత్తం బొలెరో వాహనంలో వెళ్తుండగా జైపూర్ మండలం ఇందారం ఎక్స్ రోడ్డు సమీపంలో 63వ జాతీయ రహదారిపై వెనకాల నుంచి వస్తున్న లారీ వేగంగా ఢీ కొట్టడంతో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళా కూలీలు స్పాట్‌లో మృత్యు వాత పడ్డారు, పది మంది తీవ్రంగా గాయల పాలయ్యారు.



2లో..

## గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

★ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

– నస్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త



2లో..

## గిడ్డంగుల గోడౌన్‌ను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



ఆదిలాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం ఖుర్షిద్ నగర్‌లోని కేంద్ర ప్రభుత్వ గిడ్డంగుల సంస్థ గోడౌన్‌ను సోమవారం అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లోని సోయాబీన్ నిల్వలను, వాహనాల ద్వారా ఎగుమతి, దిగుమతి ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. దిగుమతి అవుతున్న సోయాబీన్ నాణ్యత శాంపిల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటించి పంట కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మేనేజర్, వి.రవి కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు...

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాల్సిన అవసరం ఉందని నూతన సర్పంచులు తమలో తాము అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీలకు నిధులు విడుదల చేసి, అధికార యంత్రాంగం సహకారం అందించాలని కోరుతున్నారు. జిల్లా యంత్రాంగం, నాయకులపై ఆశలు:గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిపాలన యంత్రాంగంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని, పెండింగ్ పనుల పూర్తి కోసం, నూతన పనుల ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేయాలని సర్పంచులు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా సమస్యల సంకటన్ని ఛేదిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని పలువురు సర్పంచులు స్పష్టం చేశారు.

## బొలెరో వాహనాన్ని ఢీకొన్న లారీ

# ముగ్గురు కూలీలు మృతి

(మొదటిపేజీ తరువాయి)



క్షతగాత్రులను చికిత్స కొరకు, మృత దేహాలను పోస్ట్‌మార్టం కొరకు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగం, ఇరుకు రహదారి ప్రమాదానికి కారణం... శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం నుండి చెన్నూర్ వెళ్లే జాతీయ రహదారి ఇరుకుగా ఉండడం, లారీ డ్రైవర్ అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది. ఈ దుర్గటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్ కుమార్, ఎస్సై శ్రీధర్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## గడ్డం వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం

నస్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుండి లోక్ సభ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన గడ్డం వెంకటస్వామి వర్ధంతి వేడుకలలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా యువజన క్రీడా సేవల శాఖ అధికారి హనుమంత రెడ్డి లతో కలిసి గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడిగా గడ్డం వెంకటస్వామి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మహనీయులు ఆచరించిన మార్గాన్ని అనుసరిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుతీరిన గ్రామపంచాయతీ పాలకవర్గాలు

లింగాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:



మండలంలోని లింగాపూర్, జముల్ ధర తదితర మొత్తం 14 గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రామాణస్వీకారం చేసుకొని బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్. ఉప సర్పంచ్. వార్డ్ మెంబర్స్. అభివృద్ధిపై అసలు పెంచుకున్న గ్రామాలు, ప్రామాణ స్వీకారం అనంతరం, దంపూర్ లొద్దిగూడ సర్పంచ్ కుమ్ర రమణి శంకరమ్మ మాట్లాడుతూ. ఇది నా విజయం కాదు దంపూర్ లొద్దిగూడ గ్రామ ప్రజలది, యువతరనిది. నేను మీ సేవకుని మీ అందరి సహకారంతో, దంపూర్ లొద్దిగూడ గ్రామపంచాయతీని సమగ్రంగా అన్ని విధులుగా అభివృద్ధి సాధించడం లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. యువత చదువుపై దృష్టి పెట్టే విధంగా కృషిచేసి నిరుద్యోగ నిర్మూలన చేస్తా అని అన్నారు. మన గ్రామానికి వెన్నెముక లాంటి వ్యవసాయానికి బోర్లు, బావుల ద్వారా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ రంగాని అభివృద్ధి పరుస్తా, మా గ్రామాలలో ముఖ్యంగా రోడ్డు సమస్య గురించి ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు వేసే విధంగా కృషి చేస్తా. మా గ్రామాలకు ఆసుపత్రి చాలా దూరం మా ప్రాంతంలో పల్లె దవకాన మంజూరు చేయిస్తా అని తెలిపారు.

# కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయంలో చట్టాలపై అవగాహన

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కాగజ్‌నగర్‌లోని కేంద్ర ప్రభుత్వ పీఎం శ్రీ నవోదయ విద్యాలయంలో సోమవారం ఆసిఫాబాద్ భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భరోసా బృందం సభ్యురాలు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ మాట్లాడుతూ ఆడపిల్లల పట్ల సమాజంలో నిత్యం జరిగే వేధింపులు, అత్యాచారాల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సేఫ్ టచ్, ఆన్ సేఫ్ టచ్, పోక్సో చట్టం , దాని శిక్షలు బాల్య వివాహాలు, కిశోర వయస్సు ఆకర్షణలు, సోషల్ మీడియా – ప్రయోజనాలు మరియు నష్టాలు గురించి వివరించారు. ఈ సందర్భంలో ఎలా ప్రవర్తించాలనే విషయాలపట్ల అవగాహన కల్పించారు. అనంతరం విద్యాలయ ప్రిన్సిపల్ రేపాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని తద్వాత తమ జీవితాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండాలని ఆకాంక్షించారు. భరోసా సెంటర్ ఎస్ఐ తిరుమల మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షనతో మెలుగుతూ భరోసా కార్యక్రమం పట్ల సమాజంలో అందరికి తెలుపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సభ్యులు

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి: ఎటిడివో సురేష్

జన్నారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎటిడివో సురేష్ అన్నారు. జన్నారం మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కాంప్లెక్స్ మీటింగ్‌కు నూతన ఎటిడివో సురేష్, ఎసిఎంవో లక్ష్ముమ్మయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ శివరాజం, ఎస్‌సిఆర్‌పి రఘునాథం, సిఆర్‌పి బుచ్చన్న హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్నారం, దండేపల్లి మండల గిరిజన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## "మీ డబ్బు-మీ హక్కు" ద్వారా క్లయిమ్ చేసుకొని సొమ్మును తిరిగి పొందండి

**- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి**

నస్పూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్టాఫీసులలో క్లయిమ్ చేసుకోని సొమ్మును తిరిగి పొందేందుకు ప్రభుత్వం మీ డబ్బు మీ హక్కు ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్ ఖాతాలలో ఉన్న డిపాజిట్లు, భీమా సంస్థలలో మిగిలిపోయిన డబ్బులను సంబంధీకులు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని, ఇందులో భాగంగా ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు ఈ సేవను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ నుండి డిసెంబర్ 31వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 1 లక్షా 38 వేల ఖాతాలలో 32.7 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నాయని తెలిపారు. ప్రజల సొమ్ము ప్రజలకే చేరాలనే ఉద్దేశ్యంతో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి జాతీయ స్థాయి సంస్థలు, బ్యాంకులు, భీమా సంస్థలు ఉమ్మడిగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నాయని, ప్రత్యేక శిబిరంలో ఆస్తుల క్లయిమ్ విధానంపై మార్గ నిర్దేశం ఇవ్వడం జరుగుతుందని, బ్యాంకులలో క్లయిమ్ చేయని డిపాజిట్లు ఉన్న వారు ఉద్గం వెబ్సైట్ ద్వారా వివరాలు పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామాలల్లో కొలువుదీరిన పాలకవర్గం

జైపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త

జైపూర్ మండలంలో సోమవారం 20 గ్రామ పంచాయతీలలో నూతన పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నూతన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో 20 గ్రామ పంచాయతీలల్లో ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ సభ్యులు ప్రమాణం చేసి, ఫైళ్ళ పై సంతకాలు చేసి బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్ల క్రితమే సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియామంచింది. దీంతో గ్రామాల్లో సమస్యలు పేరుకు పోయాయి.

***పంచాయితీల్లో పండుగ వాతావరణం..***

మండలంలోని 20 గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సోమవారం పండుగ వాతావరణం సంతరించుకోంది. గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధుల సమక్షంలోఅధికారుల పర్యవేక్షణలో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వి రాజకీయ పార్టీల నాయకులు నూతన పాలకవర్గ సభ్యులకు శాలువలు, పూలమాలలు వేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు నూతన ఎన్నికైన ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పారిశుధ్యం, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీఓ బాపురావు, ఎమ్మార్వో వనజ, డీఈ విద్యాసాగర్ రావు, హౌసింగ్ ఏఈ కాంక్ష, ఏఈ భూపతి, రాజ్ కుమార్, ఏపీవో బాలయ్య ఈసి రాజమోళి, డిప్యూటీ తహాశీల్దార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన కొత్త పాలకవర్గం

బెజ్జూర్, ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలో సోమవారం కొత్త సర్పంచులు కొలువు తీరారు. మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో ప్రమాణస్వీకారం చేయించారు. బెజ్జూర్ మండల కేంద్రంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కుష్ణపల్లి గ్రామంలో తహసిల్దార్ రామ్మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. కుష్ణపల్లి సర్పంచుగా వడ్డేపల్లి లావణ్య, బెజ్జూర్ దుర్గం సరోజ, అందుగుల గూడ కుమురం లక్ష్మి, మొగవెల్లి కొడిపె శంకర్, బారెగూడ తేలి సుశీల, కుంటల మానేపల్లి గావిడే స్నేహ, కుకుడ తొర్రెం చిరంజీవి, ఊట్ సారంగపల్లి ఏణుక శ్రీహరి, రెబ్బెన నందిపేట రాజయ్య, పోతేపల్లి కుమ్మరి రామకృష్ణ, అంబఘాట్ తలండి నగేష్, సోమిని పెగడపల్లి సరిత, ముంజంపల్లి తొర్రెం బానయ్య, మర్తిడి మన్నెంపల్లి మల్లేష్, సులుగుపల్లి సోయం చిన్నయ్య, తలాయి సడ్మేక సాయికిరణ్, సుష్మీర్ తొర్రెం చంద్రకళ, కాటేపల్లి బండి సోని, తుమ్మలగూడ కొండా రాంప్రసాద్, లంబడిగూడ ధరావత్ కవిత, పెద్ద సిద్దాపూర్ సెండె పద్మ, పాపన్ పేట బుజాడి అనసూర్య సర్పంచులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారిలో కుష్ణపల్లి సర్పంచ్‌గా వడ్డేపల్లి లావణ్య వరుసగా మూడుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై హ్యాట్రిక్ సాధించగా, అందుగుల గూడ సర్పంచుగా ఎన్నికైన కుమురం లక్ష్మి గత ఎన్నికల్లో ఎంపీటీసీగా ఎన్నికయ్యారు. 2019లో ఎన్నికైన సర్పంచుల పదవీకాలం 2024 ఫిబ్రవరితో ముగిసింది. దాదాపు రెండు సంవత్సరాల కాలం ప్రత్యేక అధికారుల పాలనలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ అనేక సమస్యలు తిష్ట వేసి ఉన్నాయి. దీంతో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు సమస్యలను తీర్చి గ్రామపంచాయతీలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## మారుమూల గూడెంలో డా.కావేరి ఫౌండేషన్ సేవలు

సారంగాపూర్, ప్రభాతవార్త:



నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని దట్టమైన అటవీప్రాంతం, విద్యుత్ కాంతులు, రోడ్డు సౌకర్యం లేని చాకిరేవుగూడెంలో డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలను డాక్టర్ అప్పాల చక్రధరి, ఫౌండేషన్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకోవడానికి ఎలాంటి సౌకర్యం లేని గూడానికి, సామాగ్రిని, మందులను, సిబ్బందిని తరలించడానికి కొసగుట్ట నుండి ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను ఉపయోగించారు. చాకిరేవు, వసుపల్లి, నాయక్‌పోడ్‌గూడ, కొత్తగూడెం గ్రామాల ప్రజలకు ప్రముఖ వైద్యులు అప్పాల చక్రధరి వైద్య శిభిరం నిర్వహించి సుమారు 55 మంది చిన్నపిల్లలను, 70 మంది పెద్దవారిని పరీక్షి ంచి ఉచితంగా మందులు పంపిణి చేశారు. సుమారు రెండు లక్షల విలువైన మందులు అందించామని వారు తెలిపారు. ఇలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న వారికి ఆరోగ్యపరమైన జాగ్రత్తల గురించి డా.చక్రధారి అవగాహన కల్పించారు. పౌష్టికాహార లోపం ఉన్నవారిని గుర్తించి పలు మందులను అందజేశారు. గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల చీకటి పడగానే బయటకు వెళ్లలేని పరిస్థితిని గమనించి, ప్రతి ఇంటికి సోలార్ లైటింగ్‌లను అందజేశారు. ఆదివాసి గోండు గిరిజన ప్రజలు ఇత్తడి సర్వలు ఆరాధ్యంగా భావిస్తారని, నాలుగు గూడెంల ప్రజలకు ఇత్తడి సర్వలు, ముంతలు అందజేశారు. అటవీ ప్రాంతంలో తీవ్రమైన చలిని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు, స్వెట్టర్లు అందజేశారు. గ్రామ ప్రజలందరు పండుగలు, జాతరాలు, వివాహాల సందర్బంగా వంటలు చేసుకోవడానికి విలువైన వంట సామాగ్రిని కూడా అందజేశారు. వారంతపు సంతనుండి సరుకులు తెచ్చుకునేటట్లు బ్యాగులను అందజేశారు. దట్టమైన ఆరణ్యంలో నివసించే ఆదివాసులకు డా. అప్పాల కావేరి ఫౌండేషన్ సేవలు అందడం అభినందనీయమని వక్తలు డా.తుమ్మల దేవరావ్, నేరెళ్ల హన్మంత్ అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేందర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఆశిష్, డా. శ్రీనివాస్, మైస అరవింద్, పోలీస్ భీమేష్, దీపక్ రెడ్డి, రాజేష్ వార్డ్ మెంబర్ జంగుబాయి, హేమంత్ గ్రీష్మ, గ్రామ పటేల్ పాల్గొన్నారు.

# బలరామ్ ఆధ్వర్యంలో సింగరేణి గ్లోబల్ లిమిటెడ్-సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటు

✪ సింగరేణి సంస్థకు ఎనలేని సేవలందించిన

## బలరాం నాయక్

✪ సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**జైపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

సీ అండ్ ఎండి బలరామ్ ఆధ్వర్యంలో సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థల ఏర్పాటుతో సింగరేణి విశ్వ వ్యాప్తం అయినట్లు సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌ల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు దరావత్ పంతులా అన్నారు. ఆదివారం ఇల్లేందు క్లబ్‌లో సింగరేణి ఎస్సీ, ఎస్టీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌కు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సేవలందించిన బలరాం 2017 డిసెంబర్ నుండి 2025 వరకు సుమారు ఏడు సంవత్సరాలపాటు డిప్యూటేషన్‌పై సేవలందించారని అన్నారు. సింగరేణిలో డైరెక్టర్ (ఫైనాన్స్)గా తన సేవలను ప్రారంభించి, అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్), డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్), డైరెక్టర్ (ఆపరేషన్స్) వంటి కీలక బాధ్యతలను ఏకకాలంలో సమర్థవంతంగా నిర్వహించారన్నారు. తదనంతరం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి, సింగరేణి సంస్థను అపూర్వ అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. పేద కుటుంబ నేపథ్యం నుంచి ఐఆర్ఎస్ స్థాయికి ఎదిగిన ఆయన, సింగరేణిలో కార్మిక కేంద్రితమైన, సామాజిక న్యాయాన్ని ప్రతిబింబించే పరిపాలనకు బలమైన పునాది వేశారని, ముఖ్యంగా దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్టీ బ్యాక్లాగ్ ఉద్యోగ నియామకాల సమస్యను ధైర్యంగా పరిష్కరించి చరిత్ర సృష్టించారని, అందులో భాగంగా పీడీఎఫ్ కేటగిరీలో 350 మంది ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు, ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న 665 ఎస్టీ బ్యాక్లాగ్ ఖాళీలను భర్తీ చేసి గిరిజన యువత జీవితాల్లో వెలుగులు నింపడం సింగరేణి చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. కార్మికుల శాలరీ అకౌంట్లకు అనుసంధానంగా 1కోటి25లక్షల ప్రమాద బీమా, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాల ద్వారా కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించారన్నారు. ఈ సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాలు, ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా కార్మికులు వారి కుటుంబాల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషించారన్నారు. రోజుకు 15-18 గంటల పాటు పనిచేస్తూ, అర్ధరాత్రి వేళల్లోనూ కార్మికుల సమస్యలను పరిష్కరించిన ప్రజాహిత పరిపాలకుడిగా కార్మికుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. కార్మికులతో కలిసి అల్పాహారం చేయడం, గనుల్లో ప్రత్యక్షంగా పర్యటించడం ద్వారా సీఎండీ హోదాను కార్మికులకు మరింత చేరువ చేశారని, బొగ్గుతో పాటు విద్యుత్ ఉత్పత్తి, సోలార్ ఎనర్జీ, కీలక ఖనిజాల అన్వేషణ వంటి రంగాల్లో సింగరేణి సంస్థను విస్తరించారని తెలిపారు. ఒడిశాలో నైనీ గనిలో ఉత్పత్తి ప్రారంభం, రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సోలార్ ఒప్పందం, కర్ణాటకలో బంగారం-రాగి అన్వేషణ లైసెన్సులు పొందడం, క్రిటికల్ రేర్ ఎర్త్ మెటల్స్‌కు సంబంధించి నీతి ఆయోగ్‌లో సభ్యత్వం వంటి కీలక విజయాలు సాధించారని అన్నారు. అలాగే సింగరేణి గ్లోబల్ లిమిటెడ్, సింగరేణి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థల ఏర్పాటుకు బలమైన పునాది వేసిన ఘనత దక్కించుకున్నారని అన్నారు. ఆయన పరిపాలనలో సింగరేణి సంస్థ టర్నోవర్ రూ.37,000 కోట్లకు, స్థూల లాభం రూ.8,456 కోట్లకు, నికర విలువ రూ.24,100 కోట్లకు చేరి సంస్థ చరిత్రలోనే అత్యుత్తమ ఆర్థిక ఫలితాలను నమోదు చేసిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 21,000 మొక్కలను నాటి ప్రకృతి ప్రేమికుడిగా ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సింగరేణి పాఠశాలల్లో సీబీఎస్ఈ విద్యా విధానం ప్రవేశపెట్టడం, ఆసుపత్రుల ఆధునికీకరణ, కార్మిక సంక్షేమానికి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలతో సంస్థకు నూతన గుర్తింపును తీసుకువచ్చారని అన్నారు. అనంతరం ఎన్. బలరాం, సేవలకు కృతజ్ఞతగా సింగరేణి ఎస్సీ అండ్ ఎస్టీ అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ధరావత్ పంతుల - అధ్యక్షులు (ఎస్టీ అసోసియేషన్), ఈ. రాజేశ్వర్ రావు - అధ్యక్షులు (ఎస్సీ అసోసియేషన్), బి. నాగేశ్వర్ రావు - జనరల్ సెక్రటరీ (ఎస్టీ అసోసియేషన్), ఏ. నాగేశ్వర్ రావు - జనరల్ సెక్రటరీ (ఎస్సీ అసోసియేషన్), ఏ. భాస్కర్ రావు - సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఎస్టీ అసోసియేషన్), ఎం.వి. రావు - వైస్ ప్రెసిడెంట్ (ఎస్సీ అసోసియేషన్), జి. దశరత్ - వర్కింగ్ ప్రెసిడెంట్ (ఎస్టీ అసోసియేషన్) ఆధ్వర్యంలోఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి. సూర్యనారాయణ - డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎం. తిరుమలరావు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ముఖ్య అతిథులుగా చీఫ్ లైసన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య జీఎం ఇల్లందు ఏరియా, కిరణ్ రాజకుమార్ సిఎంఓ, వెంకటేశ్వర్లు జీఎం సివిల్, రాజీవ్ కుమార్ జీఎం విజిలెన్స్, బొజ్జ రవి జీఎం, ఆంతోటి నాగేశ్వరరావు జనరల్ సెక్రటరీ ఎస్సీ అసోసియేషన్ సింగరేణి సీనియర్ అధికారులు సింగరేణి ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఘనంగా రామానుజన్ జయంతి






గణిత ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది

**నిర్మల్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

దిలావర్‌పూర్ మండలంలోని ప్లేయర్ హై స్కూల్ సిర్గాపూర్‌లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కెవి నరసింహారెడ్డి మాట్లాడుతూ జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అన్ని విషయాలలో గణితం చాలా అవసరం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత విజ్ఞాన ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బెజ్జూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల తో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిని బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో గణిత ఎగ్జిబిషన్ నిర్వహించారు. అనంతరం గణిత శాస్త్ర ఉపాధ్యాయునికి సన్మానం చేశారు. గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత, ప్రధానోపాధ్యాయుడు పంద్రం బిక్షమయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**పెంచికల్ పేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత దినోత్సవాన్ని హెడ్ మాస్టర్ విజయనిర్మల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్స్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోబోటిక్స్ వర్క్ షాప్ లో విద్యార్థులకు ప్రయోగిక రోబోటిక్స్ పరిచయం చేశారు. ఎలక్ట్రానిక్ సెన్సార్లు, మోటార్లు, ప్రాజెక్ట అభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగాభవాని, ఆత్మరామ్, సంతోష్, భారతి, ఈశ్వర్, సమ్మయ్య, భాగ్యశ్రీ, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉట్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

మండలంలోని ఆశ్రమ పాఠశాల హస్నాపూర్, న్యూ నలంద పాఠశాల లో గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు భోదించే గణిత ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించి గణిత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన హెడ్ మాస్టర్ రాథోడ్ మంగులాల్, జాదవ్ వసంతరావు. సోమవారం వారు మాట్లాడుతూ విద్యార్థులకు తీర్చిదిద్దే బాధ్యతలు ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మందమర్రి పట్టణ కేంద్రంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్ మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ అమూల్యమైన సేవలు అందించారని కొనియాడారు. గణిత ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ రవి, ప్రైమరి, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల.సునీత, తిరుమల, గణిత ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు.




వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



ఎథిక్ అకాడమీ చిన్నారులు

**మంచిర్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో ఉన్న ఎథిక్ అకాడమీ స్కూల్‌లో భారతదేశ ఖ్యాతిగాంచిన గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని, 2025 సంవత్సరంలో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన యాక్టివిటీ బేస్డ్ గణిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంఖ్యలు, ఆకారాలు, లెక్కల ద్వారా చిన్నారుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాలు రూపొందించబడగా, అవి పిల్లలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎథిక్ అకాడమీ డైరెక్టర్ చరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్, లక్ష్మి రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎథిక్ అకాడమీ డైరెక్టర్ శ్రీ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి చిన్నారిలో దాగి ఉన్న ప్రతిభకు స్ఫూర్తని, గణితం భయపడే విషయం కాదని, ఆలోచనను పెంచే శక్తివంతమైన సాధనం అని, ముఖ్యంగా ప్రీప్రైమరీ దశలో గణితాన్ని ఆనందంగా పరిచయం చేస్తే పిల్లల్లో తార్కిక ఆలోచనతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అని తెలిపారు. అలాగే ఎథిక్ అకాడమీలో గణిత విద్యను ఆటలు, అనుభవాలు, సహజ కార్యకలాపాల ద్వారా నేర్పిస్తున్నామని, దీని వల్ల పిల్లలు చిన్న వయసులోనే సంఖ్యలతో స్నేహం పెంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటానికి ఉపాధ్యాయుల కృషి, సిబ్బంది సమన్వయం మరియు తల్లిదండ్రుల సహకారం ఎంతో తోడ్పడిందని ఆయన తెలిపారు. చిన్నారుల విద్య ప్రాముఖ్యతను సమాజానికి చేరవేయడంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ పత్రికా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ప్రముఖ భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 22న బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాఠశాల డైరెక్టర్ ఈ. రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం.రాజ రమేష్‌లు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని ప్రతి ఏటా డిసెంబర్ 22న దేశవ్యాప్తంగా జాతీయ గణిత దినోత్సవం జరుపుకుంటమన్నారు. 1887లో తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన రామానుజన్ ఎటువంటి అధికారిక శిక్షణ లేకుండానే గణితంలో అద్భుతమైన ఆవిష్కరణలు చేశారని, గణితం కేవలం అంకెలకు పరిమితం కాదు, అది జీవితంలో ఎదురయ్యే సమస్యలను తార్కికంగా పరిష్కరించే విధానాన్ని నేర్పుతుందని, రామానుజన్ అందించిన స్ఫూర్తితో గణిత శాస్త్రాన్ని విధ్యార్థులు అధ్యయనం చేయాలన్నారు. గణితం కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని, అది నిత్య జీవితంలో ఒక భాగమని విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాల ఆకృతులు, నమూనాలు మరియు రంగులతో వేసే ముగ్గులలో దాగి ఉన్న గణిత సూత్రాలను ఈ ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



గణిత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం





# ఘనంగా గడ్డం వెంకటస్వామి వర్ధంతి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి వర్ధంతిని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన సేవలను గుర్తిస్తూ నిరంతరం స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి వేడుకలను నిర్వహిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**మందమర్రి, డిసెంబర్22, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ఉన్న మనోవికాస్ స్కూల్‌లో విద్యార్థుల సమక్షంలో కాక వెంకటస్వామి 11వ వర్ధంతిని ఘనంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కాక వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ కాక వెంకటస్వామి పేదల మనిషి అని, పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో దాదాపు 75 వేల పేద కుటుంబాలకు గుడిసెలు ఇప్పించిన ఘనత కాక వెంకటస్వామికే దక్కుతుందన్నారు.అలాగే, ఒకప్పుడు నష్టాల్లో కూరుకుపోయి మూతపడే పరిస్థితిలో ఉన్న సింగరేణి సంస్థను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సుమారు 450 కోట్ల రూపాయల రుణం తెచ్చి సంస్థను నిలబెట్టిన నాయకుడు కాక వెంకటస్వామి అని గుర్తు చేశారు. నేడు సింగరేణి కార్మికులు పెన్షన్ పొందుతున్నారంటే దానికి కారణం కాక వెంకటస్వామి కృషేనని, అలాగే గోదావరి జలాలను ప్రజలు తాగుతున్నారంటే దానికి కూడా ఆయనే కారణమని తెలిపారు.కాక వెంకటస్వామి చేసిన సేవలు ఎనలేనివని, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త, అభిమానులు కొనసాగించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకారం రమేష్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్, మంకు రమేష్, ఎర్ర రాజు, మంద తిరుమల్, ఎండి ఇసాక్, సట్ల సంతోష్, దుర్గం ప్రభాకర్, తుంగపిండి రాజేష్, సోతుకు రాజయ్య, తుంగపిండి విజయ్, రాకం సంతోష్, సామ్యూల్, భాస్కర్, వెంకటాద్రి, కొలిపాక సదానందం, విజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి మహంతు అర్జున్, చెన్నూరు నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నీరటి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, వడ్లూరి సునీల్ కుమార్, ముడారపు శేఖర్, చిప్పకుర్తి శశిధర్, సురేందర్, లక్ష్మణ్, రాజేష్, శ్రీనివాస్, రమేష్, శ్రీధర్, సూరజ్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## కార్మెల్ అకాడమీలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**మందమర్రి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని కార్మెల్ అకాడమీ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మందమర్రి సింగరేణి కాలరీస్ కంపెనీ జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ముఖ్య హాజరయ్యారు. వీరితో పాటు ఫాదర్ పయసు ఫాదర్ సాఫిన్ ఫాదర్ జిజో కార్మెల్ పాఠశాల డైరెక్టర్ జేవీఆర్ రెక్స్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న మ్యాథమెటిక్స్ డే ను కూడా ఘనంగా నిర్వహించారు. ముందుగా రామానుజన్ చిత్రపటానికి ఏరియా జీఎం రాధాకృష్ణ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణితం అంటేనే జీవితం అని జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పరిష్కారం లేని సమస్య లేదని ఆత్మస్థైర్యంతో విద్యార్థులు ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కన్నాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్‌గా నాతరి మల్లమ్మ, ఉప సర్పంచ్ సూరమ్మ, వార్డు సభ్యులు భామండ్లపల్లి భరత్, దోనేటి లక్ష్మి, ఇప్ప రజిత, మంతెన కిరణ్, గుమ్ముల ప్రేమలత, ఆసంపెల్లి రవళి, భామండ్లపల్లి స్వామి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూమాట్లాడారు. గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సమర్థవంతమైన ప్రజా పాలన అందించాలని, గ్రామాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు. మాజీ జడ్పిటిసి కార్కూరి రాంచందర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, మాజీ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్, నాయకులు మునిమంద రమేష్, గెల్లి రాజలింగు, నెల్లి రమేష్, బండి రాము, తదితర కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.




## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

**నిర్మల్ పట్టణం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ, ఏఆర్వోల తో ఎస్ఐఆర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్) లో భాగంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోజుకు దాదాపు 10 వేల చొప్పున మ్యాపింగ్ ప్రక్రియను చేయాలని అన్నారు. వారం రోజుల లోపు మ్యాపింగ్ ప్రక్రియలో వృద్ధి నమోదు కావాలని ఆదేశించారు. నిర్ధిష్ట సమయంలోపు ఈ ప్రక్రియ ముగించాలని పేర్కొన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు, ఓటరు జాబితాలో సరిగా లేని ఓటర్ల ఫోటోలు గుర్తించి, ఫారం నంబరు 8 ద్వారా అసలైన ఫొటోలతో ఆధునీకరించాలని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగమైన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియకు సరిపడినంత మందిసిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. ఈ విసిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, తహసిల్దార్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏడు సంవత్సరాలకు లభించిన భూమి పట్టా

### - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

**ఉట్నూర్,డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఉట్నూర్ పరిధిలోని ఉట్నూర్ మండలం తాండ్ర గ్రామానికి చెందిన మండే మల్లారి, సండే సారూబాయ్ లకు ఏడు సంవత్సరాలకు భూమి పట్ట లభించిందని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ మండలంలోని తాండ్ర గ్రామ శివారులో గల 49/23/1/2 సర్వే నంబర్ లో 5.03 ఎకరాలు, 49/23/3 సర్వే నెంబర్ లో 5.03 ఎకరాల భూమి విస్తీర్ణానికి లబ్ధిదారులకు పట్టా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.



భూమిపట్టా అందిస్తున్న ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

## పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి: ఎంఈఓ

**లక్షెటిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



విద్యార్థులను రాబోయే వార్షిక పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం చేయాలని విద్యాధికారి శైలజ ఉపాధ్యాయులను కోరారు. సోమవారం లక్షెట్టిపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులతో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరిలో జరగనున్న పరీక్షల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు మురళీధర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్‌గా జక్కు సుష్మ భూమేష్‌కు అఖండ విజయం అందించిన

# ప్రజలకు ధన్యవాదాలు

## - ఖానాపూర్ ఎంఎల్‌ఏ వెడ్మా బొజ్జు పటేల్



ప్రమాణ స్వీకారం చేస్తున్న పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్

**జన్నారం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

సోషల్ మీడియాలో మాపై పిచ్చి కూతలు కూసిన వారిని ఎవ్వరినీ వదిలి పెట్టమని వారి భరతం పడతాం అని ఎంఎల్‌ఏ వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం చేపట్టిన ర్యాలీలో ఆయన మాట్లాడాతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కు సుష్మ భూమేష్‌ను ఓడించడానికి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేశారని, సోషల్ మీడియాలోనే కాకుండా ప్రచారంలో కూడా మాపై ఎన్నో కుట్రలు చేసినా ప్రజలు గత ఐదు సంవత్సరాల పదవీ కాలంలో తన భర్త భూమేష్ చేసిన అభివృద్ధిని మరిచిపోకుండా అత్యంత భారీ మెజారిటీతో జక్కు సుష్మ భూమేష్ ను గెలిపించారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న భూమేష్ ఎన్నికల ముందు గ్రామ అభివృద్ధిని ఆకాక్షించి నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తానని, సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్‌కు అభివృద్ధి కోసం చేసే ఏ పనికైనా నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా మండల కేంద్రములోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఖచ్చితంగా ఏర్పాటు చేయిస్తామని, అలాగే ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న డ్రైనేజీ వ్యవస్థ పనులు కూడా చేయిస్తామని అన్నారు. గ్రామాభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు. అంతకు ముందు గ్రామ పంచాయితి కార్యాలయంలో ఉదయం 11.30 సమయంలో పొనకల్ మేజర్ గ్రామ పంచాయితి సర్పంచ్‌గా జక్కు సుష్మ భూమేష్ అందరి సమక్షంలో సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఉప సర్పంచ్ అప్పాల జలపతి, 14 మంది వార్డు మెంబర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. తదనంతరం బొలెరో వాహనం ఎక్కి సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పంచాయితి కార్యాలయం నుండి తెలంగాణ తల్లి విగ్రహం సర్కిల్ వరకు చేరుకుని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడ నుండి ప్రధాన రహదారి నుండి అంబేద్కర్ కూడలికి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి నేరుగా మండల కేంద్రములోని జక్కు లచ్చవ్వ బుచ్చయ్య ఆర్య వైశ్య భవన్‌కు చేరుకున్నారు. చేపట్టిన ర్యాలీలో ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆర్య వైశ్య భవన్‌లో అందరికీ భోజన సదుపాయం కల్పించారు. ఈ సంధర్బంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతు ఎంఎల్‌ఏ వెడ్మా బొజ్జు పటేల్ సహాయ సహకారాలతో అన్ని అభివృద్ది పనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో భూమేష్ అన్న యువసైన్యం కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆర్య వైశ్యులు, ప్రజలు ముఖ్యంగా మహిళా సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






బేతి నాగరాజు | ఎండి.మోబిన్ | మారెళ్ళ సురేష్ రెడ్డి | ఉప్పుగంటి రవితేజ

## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఉత్తమ ఉద్యోగులు

**జైపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంటులో నలుగురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు. వాటర్ సిస్టం అండ్ వాటర్ మేనేజ్మెంట్ విభాగం ఈఈ (ఈఅండ్ఎం) విభాగం నుండి బేతి నాగరాజు, అకౌంట్స్ ఆఫీసర్, ఫైనాన్సు విభాగం నుండి ఎండి.మోబిన్, సివిల్ విభాగం నుండి సీనియర్ అసిస్టెంట్ మారెళ్ళ సురేష్ రెడ్డి,ఏరియా స్టోర్ విభాగం నుండి ఉప్పుగంటి రవితేజ ఉత్తమ ఉద్యోగులు ఎంపికయ్యారు. ఈ వేడుకలలో ఉత్తమ ఉద్యోగులకు సింగరేణి పవర్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ డెరెక్టర్ చిరంజీవి, జీఎం నరసింహారావు, జీఎం (పిసిఎస్) (ఓఅండ్ఎం) మదన్మోహన్ బహుమతులు ప్రదానం చేయనున్నారు.



ప్రమాణస్వీకారం అనంతరం చెక్కును అందజేస్తున్న సర్పంచ్ రాంచందర్

## అందరి సమన్వయంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### - కెరమెరి నూతన సర్పంచ్ ఆనంద్ రావు

**కెరమెరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

అందరిని కల్పుకొని సమన్వయంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కెరమెరి నూతన సర్పంచ్ పెందోర్ ఆనందరావు అన్నారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉప పాకుమారి శ్రీకాంత్ సర్పంచ్, పాలకవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారం చేశారు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ప్రత్యేక అధికారి ఎంపీడీఓ సురేష్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన పెందోర్ ఆనందరావు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్దే ధ్యేయంగా అందరితో కలిసి పని చేస్తానన్నారు. విద్య, వైద్య, పారిశుద్ధం, సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. గ్రామంలో చదువుకున్న నిరుద్యోగ యువత కోసం గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని హామీచ్చారు. తన పదవి కాలంలో అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషితో ముందుకు వెళ్తామన్నారు. గ్రామాన్ని ఒక రోల్ మోడల్ తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సర్పంచ్ శాలువాలతో సత్కరించారు. పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మొత్తం 31 గ్రామపంచాయతీలో సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు కార్యక్రమంలో అధికారులు, మాజీ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కెరమెరి నూతన సర్పంచ్ ఆనంద్ రావు

## బాధ్యతలు తీసుకున్న మొదటి రోజే హామీ నెరవేర్చారు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22,ప్రభాతవార్త :**



ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బొట్టుపల్లి గోపాల్ ప్రమాణ స్వీకార అనంతరం మొదటి రోజు నుండే గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారంలో నిమగ్నం అయ్యారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం మోతుగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గల త్రాగు నీటి బావిలో భక్తుల సౌకర్యార్థం నీళ్ళ మోటారు వేయించారు. దీంతో గ్రామస్థులు ఆయనను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లోని సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరిస్తానని గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవన్ కుమార్, కార్యదర్శి రాందాస్, వార్డు సభ్యులు శ్రీకాంత్, రాజేందర్, రమేష్, బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు సప్త శ్రీనివాస్ గారు, బాపు, నాందేవ్, ఆత్మరాం తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ రహదారిపై సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

**తాండూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

మండలం ఐబీలో జాతీయ రహదారిపై సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోదీ సర్కార్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలనీ, కూలీలకు సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలనీ, రోజుకు 600 రూపాయల వేతనం చెల్లించాలనీ, గతంలో ఉన్న చట్టాలన్నిటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల శంకర్, బొల్లం రాజేశం, పెరుగు, ఒంల్డీ రేవా, దుర్గం లీల, దుర్గం కవిత, కోట కుసుమ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దానం కార్యరూపం... తొలి సంతకంతో చెక్కు అందజేత

**పెంచికల్ పేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

ఎల్కపల్లి గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసి పదవి భాధ్యతలు చెప్పట్టిన భక్తు రామచందర్ తన ఎన్నికల హామీని తొలి సంతకంతోనే నెరవేర్చడం విశేషంగా నిలిచింది. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి చెందిన శ్రీరామ రాకేష్ మహేశ్వరి దంపతులకు ఆడబిడ్డ జన్మించిన సందర్భంగా సర్పంచ్ భక్తు రామచందర్ తన పదవిలో తొలి సంతకం చేసి 5116 రూపాయల చెక్కును వారికి అందజేశారు. ప్రమాణస్వీకారం చేసిన రోజునే హామీ అమలు చేయడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల వాగ్దానాలు మాటలకే పరిమితం కాకుండా కార్యరూపం దాల్చితేనే ప్రజలకు నమ్మకం పెరుగుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. నూతన సర్పంచ్ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం

**పెంచికల్ పేట్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడ్డాయి రెండేళ్ల పాటు ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిన నేపథ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించడం గ్రామాల్లో కొత్త ఆశలు నింపింది ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు గ్రామస్తులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలు హాజరై నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పన పారిశుద్ధం త్రాగునీటి సమస్యల పరిష్కారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని తెలిపారు ప్రజల సహకారంతో పారదర్శకమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు.





పరీక్ష ప్యాడ్‌లతో విద్యార్థులు

## ఎమ్మెల్సీ దండేవిఠల్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు, పిల్లలకు చేయూతనందించారు. కాగజ్‌నగర్ మండలంలోని ఆరెగూడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు, ఎగ్జామ్స్ పాడ్స్, అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పలకలు అందించారు. ఈ సందర్భంగా అమ్మ శ్రీకాంత్ మాట్లాడుతూ చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు, గ్రామస్తుల మధ్య కేక్‌కట్ చేసి మిఠాయిలు పంచుకుని వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు, గ్రామస్తులు ఎమ్మెల్సీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్, చునావర్కర్ మహేష్, సాయి, సురేష్, మహేందర్, రవి, దేవేందర్, అంజన్న , గ్రామస్తులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## అర్చక చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ధూపదీప నైవేద్య ఆర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తలపెట్టిన అర్చక చైతన్య యాత్రలో అర్చకులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని డీడీఎన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగు సత్యనారాయణశర్మ, జిల్లా అధ్యక్షులు ఒజ్జల శిరీషశర్మలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆర్చక చైతన్య యాత్ర ఈనెల 22న ఉమ్మడి నిజామాబాద్లో ప్రారంభమై మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మంగమఠం దేవాలయం, శాంతినగర్ కు చేరుకొంటున్న సందర్భంగా జిల్లాలోని అర్చకులు తప్పకుండ హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవశర్మతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా అర్చకులకు ఉద్యోగ భద్రత, వేతనాల పెంపు రూ.35 వేలు, ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాల చెల్లింపు, ఆరోగ్య కార్డులు, భవనం కెటాయింపు, ప్రభుత్వ పథకాల వర్తింపులో ప్రాధాన్యత, ప్రతి జిల్లా కేంద్రంలో అర్చక భవనాల ఏర్పాటు. దేవాలయాల్లో అర్చక కుటుంభాలకు ఉచిత శీఘ్రదర్శనం కల్పించడంతో పాటు తదితర డిమాండ్లతో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

### - సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జాదవ్ అనిత శ్రీనివాస్ నాయక్

**ఉట్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఉట్నూర్ గ్రామపంచాయతిలో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పని చేస్తానని నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన జాదవ్ అనిత శ్రీనివాస్ నాయక్ అన్నారు. సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు. ప్రమాణ స్వీక్నార కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఉట్నూర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా మస రత్ భేగం తో పాటు 18 మంది వార్డు మెంబెర్ లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఉట్నూర్ గ్రామపంచాయతి తో పాటు మండలంలోని 37 గ్రామపంచాయతిలో కూడా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్ లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనిత జాదవ్





# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి

### ప్రజలకు అందుబాటులో ఆటో అడ్డాను యధావిధిగా కొనసాగించండి - సబ్ కలెక్టర్ ఏవో, మున్సిపల్ కమిషనర్‌లకు సీఐటీయు వినతి

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని కాంట చౌరస్తా వద్ద మంచిర్యాలకు వెళ్లే బస్టాండ్ వెనకాల ఉన్న ఆటో అడ్డాను పరిశీలించడం జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో కు, మున్సిపల్ కమీషనర్ లకు సీఐటీయు వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కాంట చౌరస్తా వద్ద ఉన్న ఆటో అడ్డా గత 20 ఏళ్లుగా ఉంది. ప్రస్తుతం ఈ అడ్డా మీద సుమారు వందలాది మంది ఆటో కార్మికులు ఉన్నారు. ప్రతిరోజు వేలాది మంది ప్రజలను వారి గ్రామాలకు తరలిస్తుంటారు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు పబ్లిక్ టాయిలెట్స్ ఇదే ఆటో అడ్డా వద్ద నిర్మిస్తాం అనడం సరైంది కాదు. పక్కన కూడా (సింగరేణి) ఉచిత టాయిలెట్స్ ఉంది. వాటిని ఉపయోగంలోకి తీసుకొస్తే బాగుంటుంది కానీ ఒకే దగ్గర రెండు టాయిలెట్స్ నిర్మించడం ఎందుకని అన్నారు. మున్సిపల్ అధికారులు పునరాలోచించి పాత బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి. అదే విదంగా ఆటో కార్మికుల జీవోనాపాధిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షురాలు, చల్లూరి దేవదాస్ సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు, కట్ట రాంకుమార్ ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్‌లు

## గ్రామ అభివృద్ధికి కొత్త దిశ

**చింతలమానేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

మండలంలోని పంతొమ్మిది గ్రామాలలోనిగ్రామపంచాయతీలలో నూతన పాలక వర్గం అధికారికంగా బాధ్యతలు స్వీకరించడంతో గ్రామ అభివృద్ధికి నూతన ఆరంభం ఏర్పడింది. ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల తీర్పుతో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు పర్యవేక్షించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ పాలనను ప్రజల ఆశలకు అనుగుణంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని నూతన పాలక వర్గం స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని నూతన పాలక వర్గానికి అభినందనలు తెలిపారు.

## జిల్లా గ్రామ పాలన ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడిగా సెండే విజయ్ కుమార్

**కాగజ్‌నగర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



కుమురం భీం ఆసిఫాబాద్ గ్రామ పాలన ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షులు గా సెండే విజయ్ కుమార్‌ను ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్‌లో జిల్లా గ్రామ పాలన ఆఫీసర్స్ సంఘం ఏర్పాటు చేశారు. అధ్యక్షునిగా సండే విజయ్ కుమార్,జనరల్ సెక్రటరీగా దుర్గం సాగర్, ఉపాధ్యక్షునిగా కడప వినోద్, వర్కింగ్ ప్రెసిడెంట్గా అత్రం గంగారం, కోశాధికారిగా గేడం మారుతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సర్వర్‌లను ఎన్నుకున్నారు.

## నూతన సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**నేరడిగొండ, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, పీచర సర్పంచ్ బైరి రాజజేందర్‌లు సర్పంచ్‌లుగా సోమవారం ప్రమాన స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. అనంతరం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలలో మర్యాపూర్వంగా కలిశారు. ఎమ్మెల్యే వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా దండే విఠల్ ఎమ్మెల్సీ జన్మదినోత్సవం

**చింతలమానేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విట్టల్ పుట్టినరోజు వేడుకలను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి,వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం శ్రమిస్తూ, అందరి హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఎమ్మెల్సీ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రమాణ స్వీకారం చేస్తున్న సర్పంచ్ మాధవ్

## జాతర్ల సర్పంచ్‌గా మేస్రం మాధవ్ ప్రమాణ స్వీకారం

బజార్‌హత్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

మండలంలోని జాతర్ల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేస్రం మాధవ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఎంపీఓ మహేందర్ రెడ్డి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. సర్పంచ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గ్రామ ప్రజలు గెలిపించినందుకు రుణపడి ఉంటానని తెలిపారు. ఎంపీఓ మహేందర్‌రెడ్డి నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నవనీత, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, పటేళ్లు, యువకులు పాల్గొన్నారు.



## బాధ్యతలు చేపట్టిన నూతన సర్పంచులు

సారంగాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

మండలంలోని 32 గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు స్పెషల్ ఆఫీసర్స్ ప్రమాణం చేయించి, బాధ్యతలను అప్పగించారు. కౌట్ల(బి) గ్రామపంచాయతీ సర్పంచ్‌గా బల్గూరి అజయ్, ఉపసర్పంచ్‌గా శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులను ఎమ్మార్వో సంధ్యారాణి ప్రమాణ స్వీకారం చేయించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ డిసిఎంఎస్ అయిర నారాయణ రెడ్డి, నాయకులు వంగపోతారెడ్డి, ఐర రాజు రెడ్డి, అట్ల సత్యపాల్ రెడ్డి, వంగ దయాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజ, అడవికి నిప్పు పెట్టడంపై అవగాహన సదస్సు

సారంగాపూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

బాలుర ఆశ్రమ పాఠశాల, డ్యాంగాపూర్‌లో సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో చైనా మాంజా వినియోగం, అడవికి నిప్పు వల్ల కలుగు దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా లభించు సెలవు దినాల్లో విద్యార్థులు గాలిపటాలను చైనామంజాతో ఎగిరి వేయకుండా, కాటన్ మాంజాను వాడాలని విద్యార్థులకు సూచించారు. చైనా మాంజా వాడకం ప్రాణాంతకం, పశుపక్షాదులకు నష్టం వాటిల్లి పర్యావరణ అసమతుల్యత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నజీర్ ఖాన్, అటవీ క్షేత్రాధికారి సారంగాపూర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, రషీద్ ఎఫ్ఎస్వో, సుజాత వెన్నెల, స్రవంతి, భూమేష్, అటవీ బీట్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

# ఒక్కరోజు వేతనాన్ని దేవాపూర్ సిమెంట్ కార్మికులకు చెల్లించాలి

**- ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బి.ఎస్.పి. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు**

మందమర్రి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

దేవాపూర్ సిమెంట్ కార్మికులకు సర్పంచ్, వార్డు మెంబర్ రెండో విడత ఎన్నికల సందర్భంగా వేతనంతో కూడిన సెలవు దినం అమలు చేయాల్సి ఉండగా, కంపెనీ యాజమాన్యం ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవును ప్రకటించకపోవడం పట్ల బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కి, అలాగే జిల్లా అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. దేవాపూర్ సిమెంట్ కార్మికులకు ఒకరోజు వేతనాన్ని అదనంగా చెల్లించకపోతే, కార్మికులతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీ ఉద్యమానికి దిగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జ్ దాగం శ్రీనివాస్, సామాజిక నాయకులు పెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బి.ఎస్.పి నాయకులు



సర్పంచులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

## నూతన సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే

సారంగాపూర్, డిసెంబర్22, ప్రభాతవార్త:

మండలంలోని నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. సర్పంచులకు శాలువాలు కప్పి సన్మానించినారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ మీకు ప్రజలు గ్రామ మొదటి పౌరుడిగా ఎన్నుకున్నారు. మీరు మీ ప్రజల యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా కార్యక్రమాలను చేపట్టి, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని కోరారు. మీకు కావలసినటువంటి నిధులను ఇవ్వడంలో ముందుండి మన మండల ప్రజలందరికీ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నట్టల నివారణ టీకాలు వేస్తున్న వైద్యులు

## సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడాలి

బజార్‌హత్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

పశువులకు సీజనల్ వ్యాదులు సోకకుండా జాగ్రత్త పడాలని ఆదిలాబాద్ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రాథోడ్ రామారావు అన్నారు. సోమవారం పశు సంవర్ధక శాఖ బజార్‌హత్నూర్ ఆధ్వర్యంలో గిర్నూర్ గ్రామంలో నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 526 గొర్రెలు, మేకలకు ఉచిత సామూహిక నట్టల టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జి సాయి చైతన్య, గ్రామ సర్పంచ్ పూసాల ప్రియాంక, ఉపసర్పంచ్ జి రాజేందర్, గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల గంగయ్య, మండల పశు వైద్యాధికారి డాక్టర్. పర్వేజ్ అహ్మద్, సిబ్బంది సిహెచ్ అరవింద్, సూరజ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజాపక్షం... గ్రామాభివృద్ధే ధ్యేయం

**- సర్పంచ్ బాణోత్ కావేరి గజానంద్ నాయక్**

నార్నూర్, ప్రభాతవార్త:

సర్పంచుగా గెలిపించిన నార్నూర్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని నూతన సర్పంచ్ కుమారి బాణోత్ కావేరి గజానంద్ నాయక్ అన్నారు. నిరంతరం ప్రజపక్షమే తన ఆశయమని అన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ ఫలాల ఫలితంగానే నేడు సర్పంచ్ పదవి లభించిందని అన్నారు. ..తండ్రి చూపిన బాటలో పయనిస్తూ వారు చేసిన అభివృద్ధిని కొనసాగిస్తానని అన్నారు. తన హయాంలో నార్నూర్ పంచాయతీని జిల్లాలో ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని తెలిపారు. ఉప సర్పంచ్‌గా మహమ్మద్ ఖురేషి, వార్డ్ సభ్యులు ప్రమాణం చేశారు. కార్యక్రమంలో మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ యునుస్ అక్బానీ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, మాజీ జడ్పీటీసీలు బ్రీజులాల్, రూపావతి జ్ఞానోబా పుష్కర్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డి నాయక్, దళిత రత్న నర్సింగ్ మోరే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ, హసన్ ఖాన్, మడావి మాన్కు, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, విటిడిఎ చైర్మన్ దిగంబర్ ఆడే, బాలాజీ జాదవ్, భీక్కు చౌహన్, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఖాసీం, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, డైరెక్టర్ కాంతారావ్, గజానంద్ సెట్, రాథోడ్ అశోక్, ప్రేం సెట్, భారత్, ఫాకిరా నాయక్, శివాజీ పటేల్, షేక్ హుస్సేన్, ఖాజా సెట్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మహమ్మద్, షేక్ అహ్మద్, ఎంఐఎం అధ్యక్షులు షకీబ్, రాజు బార్కుండే జాకీర్, సుర్తికార్ అరవింద్ అర్క గోవింద్, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ బాణోత్ కావేరి గజానంద్ నాయక్



ర్యాలీలో పాల్గొన్న సర్పంచ్, ఉపసర్పంచ్

## కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులు

నార్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. మంచిర్యాల జిల్లా సోమగూడెంలో జరిగిన నేషనల్ లెవల్ యోగ, కరాటే పోటీల్లో పాల్గొన్నారు. సబ్ జూనియర్ విభాగంలో రిషిక ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు అభినందించారు. ముఖ్య అతిథిగా ముకేశ్ మాస్టర్, ప్రిన్సిపాల్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు, పిఈటి రామచందర్, కౌశిక్, మాస్టర్లు రమేష్, తిరుమలేష్ వెంకటేష్ తదితరులున్నారు.



బహుమతి అందుకుంటున్న రిషిక

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## - ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి దామోదర స్వామి

**ఉట్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి దామోదర స్వామి అన్నారు. సోమవారం ఐటిడిఏ కార్యాలయంలోని పరిపాలన అధికారి ఛాంబర్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఉట్నూర్ మండలం మార్కగూడ గ్రామానికి చెందిన కనక భగవంత్ రావ్ తనకు సోలార్ మంజూరు కోరుతూ అర్జీ సమర్పించారు. నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన జాదవ్ పరుశురాం తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరిపాలన అధికారి దామోదర స్వామి



## అట్టహాసంగా ప్రమాణ స్వీకారోత్సవం

**వేమనపల్లి, డిసెంబరు 22, ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా సోమవారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వేమనపల్లిలో వుప్పలపు సాయికృష్ణ, నీల్వాయిలో చెన్నూరి సమ్మయ్య, సుంపుటంలో దుర్గం భాగ్యలక్ష్మి, కల్లంపల్లిలో అలం లక్ష్మణ్, నాగారంలో ముల్కల్ల శ్రీలత, గోర్లపల్లిలో కొట్రంగి శ్రీనివాస్, దస్నాపూర్‌లో మడే శ్రీనివాస్, ముల్కలపేటలో ఒడిల కళ్యాణి, చామనపల్లిలో దుర్గం విగ్నేష్, రాజారంలో ఏనుగంటి మల్లీశ్వరి శేఖర్ రెడ్డి మిగతా గ్రామ పంచాయతీలలో సర్పంచులుగా ప్రమాణ స్వీకరణ చేశారు. అనంతరం సర్పంచులు తమ కుర్చీలలో ఆసీనులై బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత నూతనంగా బాధ్యతలు చేపట్టిన తమ ప్రజాప్రతినిధులను స్థానికులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కుమారస్వామి, ఎంపివో వెంకటేష్, మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ, గ్రామ స్పెషల్ అధికారులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం

**బజార్‌హత్నూర్, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

మేజర్ గ్రామపంచాయతీ బజార్‌హత్నూర్ సర్పంచ్‌గా సోమవారం పరిచ సాయన్న ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ఎంపీడీవో కే శ్రీనివాస్ సర్పంచుకు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకం ఉంచి మూడవసారి సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు వారికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. అలాగే గ్రామ సమస్యలు ఎక్కడ ఉన్న తన వద్దకు తీసుకురావాలని, సమస్యలు ఏవైనా అందరూ కలిసి పనిచేసి గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఎంపీడీవో మాట్లాడుతూ దాదాపు సంవత్సరం పాటు స్పెషల్ ఆఫీసర్ చేతుల మీదుగా గ్రామ పంచాయతీలు నడువనుండగా ఇప్పుడు వారి బాధ్యతలను సర్పంచులకు అప్పగిస్తున్నట్టు తెలిపారు. అలాగే నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సునీల్ రెడ్డి, ఉపసర్పంచ్ కొంగర్ల శారద రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బెల్లంపల్లి సిఓఈలో సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలు

**బెల్లంపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి అండర్ 14 సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ పోటీలుతెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లిలో నాలుగు జిల్లాల అండర్ 14 సాఫ్ట్బాల్ బేస్బాల్ పోటీలు నిర్వహించినట్లు ఇంచార్జ్ దశరథం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలతోపాటు నాయకత్వ లక్షణాలు కలుగుతాయని తెలిపారు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా బెల్లంపల్లి రూరల్ సీఐ పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో ఉన్నతమైన లక్ష్యాలను పెట్టుకొని ఆ లక్ష్యాన్ని చేరుకునే విధంగా లక్ష్యసాధన చేయాలని, అదేవిధంగా మంచి క్రమశిక్షణతో క్రీడా స్ఫూర్తిని చాటాలని తెలిపారు. ఈ పోటీలలో మంచిర్యాల జిల్లా బాలుర జట్టు ప్రథమ స్థానంలో, ఆసిఫాబాద్ జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలికల విభాగంలో మంచిర్యాల జిల్లా జట్టు ప్రథమ స్థానం కైవాసం చేసుకోగా, ఆసిఫా జిల్లా జట్టు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి ఎండి యాకుబ్ మాట్లాడుతూ బెల్లంపల్లి సిఓఈ పాఠశాలలో అద్భుతమైన క్రీడా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆకిడి విజయసాగర్, టోర్నమెంట్ అబ్జర్వర్‌గా బండి రవి, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎండి చాంద్ పాషా, రాజ్ మహమ్మద్, నిర్వాహకులు అల్లూరి వామన్, ముత్యకుర్తి రాజశేఖర్ పాల్గొన్నారు.

## సిర్పూర్ మండలంలో నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం

**సిర్పూర్ (టి), డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

సిర్పూర్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ తోపాటు మండలంలోని గ్రామపంచాయతీలో నూతన సర్పంచులు సోమవారం రోజున ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని లోన వెల్లి గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ జే ఈ శ్రీనివాసరావు సమక్షంలో సర్పంచ్‌గా కంట్లం సంతోష్ ఉపసర్పంచ్ కేడిం సతీష్, వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రామగోని శ్రీనివాస్ గౌడ్ ఆలూరి శ్రీశైలం బుద్ధ స్వప్నిల్ శ్యామ్ రావు ఎకోన్ కార్ విలాస్ కేడియం సురేష్ తదితరులు కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు.





## ఉచిత నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం

**లక్షెట్టిపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని మొదలలో ప్రభుత్వం ద్వారా ఉచితంగా నట్టల నివారణ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రవి హాజరై మాట్లాడుతూ... ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న నట్టల గొర్రెల, మేకల, పెంపకం దారులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. అనంతరం పశు వైద్యశాల సహాయ సంచకులు డాక్టర్ యాకుబ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకు ఒకసారి సన్నజీవుల కొరకు నట్టల ఉపయోగం తప్పనిసరి అని ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 23 నుంచి 31 వరకు మున్సిపాలిటీలో, అదేవిధంగా ప్రతి గ్రామంలో ఉచితంగా నట్టాల నివారణ మందుల పంపిణీ చేస్తామని అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి భూమయ్య, తిరుపతమ్మ, గంగ మల్లు, సురేష్, రవికుమార్, నరేష్, స్వామి, ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.




రక్తదానం చేస్తున్న దృశ్యం

## 17 రోజుల పసికందుకు రక్త కణాలు అందజేత

**మంచిర్యాల, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో 17 రోజుల పసికందుకు ఎ పాజిటివ్ రక్త కణాలు అవసరం కావడంతో మల్యాల రాజయ్య చారిటబుల్ ట్రస్టు ముందుకు వచ్చి సోమవారం రక్త కణాలు అందజేసింది. వివరాల్లో కి వెళితే,మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రిలో మోనిక అనే మహిళ 17 రోజుల కిందట ప్రసవించగా పసికందుకు రక్త కణాలు తగ్గి పోవడంతో మల్యాల రాజయ్య చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్యాల శ్రీపతిని సందర్శించడంతో వెంటనే పంచకోటి షన్ముకచారి ద్వారా పసికందుకు అవసరమైన ఎ పాజిటివ్ రక్త కణాలను సేకరించి వసికందు బందువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంద్రకోట రాజేశ్, మార్కో రాజా తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు

**సారంగాపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

నిర్మల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలను రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి సోమవారం పర్యటించి సారంగాపూర్, వెంగ్వాపేట్, సిద్దులకుంట, సర్పంచులను శాలువా కప్పి సన్మానించారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తను అన్నివేళలా మీకు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.



సర్పంచ్‌లను సన్మానిస్తున్న అల్లూరి కృష్ణవేణి